# నీలగిరి ఎక్స్‌ప్రెస్

RNI - TELTEL/2023/87644

తెలుగు దిన పత్రిక

సంచిక : 359 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 26-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

నాటికాలమందు మేటిగా కొనసాగె
భ్రూణహత్యలెల్ల భువనమందు
దాని ఫలితమిపుడు తరుణి లు దొరకక
వరుడు బాధపడియె వసుధయందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


## తెలంగాణ రాజకీయ యవనికపై
# కొత్త పార్టీ

### కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కేసీఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత





హైదరాబాద్,
తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, -మిగతా 2 లో

**పాంచజన్యం పేరుతో 5 హామీలు**

- విద్య: ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య. ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఉచిత విద్యను అందిస్తాం.
- వైద్యం: ఏ రోగానికైనా, ఏ ఆస్పత్రికి వెళ్లినా పూర్తి ఉచితంగా వైద్యం అందేలా చూస్తాం.
- వ్యవసాయం: 'రైతే రాజు' నినాదాన్ని నిజం చేస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేస్తాం.
- ఉపాధి: తమ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు.
- సామాజిక న్యాయం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సమన్యాయం



### రాజస్థాన్‌తో హై స్కోరింగ్ థ్రిల్లర్‌లో
## సన్‌రైజర్స్ గెలుపు..

- ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్‌కు ఐదో విక్టరీ
- రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం
- వృథాగా మారిన వైభవ్ సూర్యవంశీ సెంచరీ



హైదరాబాద్,
ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా నాలుగో విజయం సాధించింది. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన హై స్కోరింగ్ మ్యాచులో సన్ రైజర్స్.. ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్.. 6 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్‌కు దిగిన సన్ రైజర్స్.. మరో 9 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించింది. 229 పరుగుల -మిగతా 2 లో

### యూఏఈ కీలక నిర్ణయం..
## ఏఐతోనే 50 శాతం ప్రభుత్వ సేవలు..!


2 లో




### మమత, మోడీ..
## ఇద్దరూ ఇద్దరే

- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఆర్ఎస్ఎస్ సిద్దాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోంది
- ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్

కోల్‌కతా,
ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని -మిగతా 2 లో

### నార్వేలో పిల్లలకు సోషల్
## మీడియా నిషేధం!




2 లో

### సంపన్నుల..
## ఇండియా

### ప్రస్తుతం భారత్‌లో 207 మంది బిలియనీర్లు

- 2031 నాటికి 51 శాతం పెరిగి 313కు చేరే అవకాశం
- అత్యంత ధనవంతులున్న మహానగరంగా ముంబయి
- టెక్నాలజీ, ఇండస్ట్రియల్, క్యాపిటల్ రంగాల్లో విశేష వృద్ధి

న్యూఢిల్లీ
భారతదేశం తన రూపురేఖల్ని మార్చుకుంటోంది. పేద దేశంగా.. డెవలప్ అవుతున్న దేశమన్న దశ నుంచి.. తనను తాను మార్చుకుంటూ దూసుకెళ్తోంది. భారత్‌లో బిలియనీర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. గడిచిన ఐదేళ్లలో పెరిగిన బిలియనీర్లు మాత్రమే కాదు రానున్న ఐదేళ్లలోనూ అంతకు మించిన దూకుడు నమోదవుతుందన్న -మిగతా 2 లో



### కవిత పార్టీతో
## ఒరిగేదేమి లేదు

- తెలంగాణలో వచ్చిదే బీజేపీయే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



హైదరాబాద్
కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ -మిగతా 2 లో

### ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

- కార్మికులతో చర్చించి పరిష్కరించిన ఘనత కాంగ్రెస్‌ది
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,
బీఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు -మిగతా 2 లో

### మే 5నుంచి
## బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

- రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



కోల్‌కతా,
ప్రస్తుతం బెంగాళీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లుపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని -మిగతా 2 లో


### ఏరో హబ్‌గా..
## తెలంగాణ

### కొత్త పరిశ్రమలకు చేయూతనిస్తాం

- స్కిల్ వర్సిటీని ఏరోస్పేస్ పరిశ్రమలు వినియోగించుకోవాలి
- యువతలో సాంకేతిక స్కిల్స్ పెంచేందుకే వర్సిటీ ఏర్పాటు
- స్కై రూట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,
ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని, యువతను సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శివార్లలో ఉన్న స్కై రూట్ ఏరోస్పేస్ ను శనివారం సందర్శించారు. అక్కడి కార్యకలాపాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏరోస్పేస్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. -మిగతా 2 లో



### ప్రధాని నరేంద్రమోదీ
## తెలంగాణ పర్యటన ఖరారు

- మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ
- పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ

న్యూఢిల్లీ
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ -మిగతా 2 లో

### ఒరిజినల్ ఎప్పటికీ
## ఒరిజినలే!

- కవిత కొత్త టీఆర్ఎస్‌పై బీఆర్ఎస్ సెటైర్!
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త రాజకీయ పార్టీ
- పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)'గా నామకరణం
- ఒరిజినల్, ఫేక్ ఉత్పత్తుల ఫొటోలను షేర్ చేసిన బీఆర్ఎస్




హైదరాబాద్,
తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించిన నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని పేరు పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ వ్యంగ్యంగా స్పందించింది. ఈ మేరకు బీఆర్ఎస్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ సెటైరికల్ పోస్టు పెట్టింది. కోల్‌గేట్ టూత్ పేస్ట్, బిస్లేరీ వాటర్ బాటిల్‌కు సంబంధించి ఒరిజినల్, నకిలీ ఉత్పత్తుల ఫొటోలను పక్కపక్కనే జోడించింది. దీనికి "ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే!" అనే క్యాప్షన్‌ను జత చేసింది. కవిత తన పార్టీకి టీఆర్ఎస్ అని పేరు పెట్టుకున్నప్పటికీ, -మిగతా 2 లో

### రాజస్థాన్‌తో హై స్కోరింగ్ థ్రిల్లర్‌లో
## సన్‌రైజర్స్ గెలుపు..



మొదటి తరువాయి

లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. అభిషేక్ శర్మకు తోడయ్యాడు. దీంతో వీరిద్దరి విధ్వంసం తారా స్థాయికి చేరింది. వీరిద్దరూ పోటా పోటీగా ఫోర్లు, సిక్సర్లు కొట్టడంతో లక్ష్యం కరిగిపోతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇద్దరు ప్లేయర్లు.. హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. పవర్ ప్లే ముగిసే సరికే 89/1తో నిలిచిన సన్ రైజర్స్.. పటిష్ట స్థితిలో నిలిచింది. 24 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ.. ఆ తర్వాత కాసేపటికే ఔట్ అయ్యాడు. ఇషాన్ కిషన్ సైతం సరిగ్గా ఇన్నే బంతుల్లో ఫిఫ్టీ మార్క్ దాటాడు. అభిషేక్, ఇషాన్ కలిసి రెండో వికెట్‌కు 55 బంతుల్లో 132 రన్స్ జోడించి.. మ్యాచ్‌ను సన్ రైజర్స్ వైపు తిప్పారు. ఇషాన్ 31 బంతుల్లో 74 రన్స్ చేశాడు. చివర్లో హెన్రిచ్ క్లాసెన్ (29), నితీశ్ కుమార్ రెడ్డి (36) సత్తాచాటి.. మ్యాచ్ ముగించారు. దీంతో 18.3 ఓవర్లలో సన్ రైజర్స్.. 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కీలక సమయాల్లో క్యాచ్‌లు వదిలేయడం.. రాజస్థాన్‌కు విజయాన్ని దూరం చేసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్.. వైభవ్ సూర్యవంశీ (37 బంతుల్లో 103 రన్స్) సూపర్ బ్యాటింగ్‌తో 228/6 పరుగులు చేసింది. కానీ బౌలింగ్, ఫీల్డింగ్‌లో తేలిపోయి.. పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ విజయంతో సన్ రైజర్స్ హైదరాబాద్.. పాయింట్ల పట్టికలో మూడో ప్లేసుకు దూసుకొచ్చింది. ఆడిన 8 మ్యాచులలో ఆ జట్టు ఐదింట్లో విజయం సాధించింది. తొలి రెండో స్థానాల్లో పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ ఉన్నాయి. తాజా ఫలితంతో రాజస్థాన్ రాయల్స్ నాలుగో ప్లేసుకు పడిపోయింది.

## మమత, మోడీ.. ఇద్దరూ ఇద్దరే

మొదటి తరువాయి

చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ది కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

## యూఏఈ కీలక నిర్ణయం..
## ఏఐతోనే 50 శాతం ప్రభుత్వ సేవలు..!

న్యూఢీల్లీ



గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కీలక నిర్ణయం తీసుకుంది. 50 శాతం ప్రభుత్వ సేవలు, కార్యకలాపాలు ఏఐతోనే నడుస్తాయని ప్రకటించింది. ఏజెంటిక్ ఏఐ వినియోగాన్ని విస్తరించనున్నట్లు వెల్లడించింది. 2028 నాటికి ఈ మార్పులు తీసుకురానున్నట్లు యూఏఈ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మఖ్తుమ్ వెల్లడించారు. ప్రపంచంలోనే ఈ స్థాయిలో కృత్రిమ మేధ ను వినియోగించే తొలి దేశంగా యూఏఈ నిలవనుంది. ఇక్కడ ఏఐ ఓ సపోర్ట్ టూల్‌గా మాత్రమే కాకుండా ఒక ఎగ్జిక్యూటివ్ పార్ట్‌నర్‌గా మారనుందని యూఏఈ ప్రధాని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను మెరుగుపర్చడానికి, నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ సాంకేతికతను ఉపయోగిస్తామని తెలిపారు. ఏజెంటిక్ ఏఐ అంటే.. ఇప్పటివరకూ ఉపయోగిస్తోన్న ఏఐ వ్యవస్థలు సాధారణంగా మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాయి. కానీ ఏజెంటిక్ ఏఐ అంతటితో ఆగదు. ఒక లక్ష్యం ఇస్తే.. దాన్ని సాధించడానికి అవసరమైన దశలను తానే నిర్ణయించుకుని, అవసరమైన చర్యలు తీసుకుని, పని పూర్తయ్యేవరకు ముందుకుసాగుతుంది. అంటే ఇది కేవలం 'సమాధానం చెప్పే ఏఐ' కాదు. ఇప్పటివరకూ ఏఐ ఒక సాధనంలా పనిచేసింది. మనకు అవసరం ఉంటే ఉపయోగించుకునేలా ఉండేది. కానీ ఇప్పుడు ఏజెంటిక్ ఏఐ మనతో కలిసి పనిచేసే సహచరుడిలా మారుతున్నది. ఇది అవసరాన్ని అర్థం చేసుకుని, అనేక దశల్లో పనిచేసి, కొంతవరకు నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటోంది. కాగా ఇది చిన్న మార్పు కాదని, సహాయక టెక్నాలజీ నుంచి సహకార టెక్నాలజీకి ప్రయాణమని టెక్ నిపుణులు చెబుతున్నారు.

## నార్వేలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం!

ఓస్లో:
16 ఏండ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వాడకుండా చేయడంలో ఆస్ట్రేలియా విధానాన్ని అనుసరిస్తున్న దేశాల జాబితాలో నార్వే చేరనుంది. ఈ ఏడాది చివరి నాటికి దీనిపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని ఆ దేశం శుక్రవారం పేర్కొన్నది. 'పిల్లలు పిల్లల్లాగే వారి బాల్యాన్ని గడపాలని మేం కోరుకుంటున్నాం. అందుకోసమే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నాం' అని నార్వే ప్రధాని జొనాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఆటలు, స్నేహాన్ని, రోజువారీ జీవితాన్ని అల్గారిథమ్‌లు, స్క్రీన్లు లాగేసుకోకూడదు. పిల్లల డిజిటల్ జీవితాలను రక్షించేందుకు ఇదొక ముఖ్యమైన చర్య' అని ఆయన చెప్పారు. అయితే ఏయే సోషల్ మీడియా వేదికలపై నిషేధం విధించేది ప్రభుత్వం ప్రకటించలేదు

## ప్రధాని నరేంద్రమోదీ
## తెలంగాణ పర్యటన ఖరారు

మొదటి తరువాయి

ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

మొదటి తరువాయి




కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది.
మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# సంపన్నుల.. ఇండియా

మొదటి తరువాయి

అంచనాల్ని వ్యక్తం చేస్తోంది.. నైట్ ఫ్రాంక్ అధ్యయనం. భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం భారత్‌లో 207 మంది బిలియనీర్లు ఉంటే.. 2031 నాటికి అంటే మరో ఐదేళ్లకు 51 శాతం పెరిగి 313కు చేరుకుంటుందని నైట్ ఫ్రాంక్ తన తాజా అధ్యయనంలో అంచనా వేసింది. అంతేకాదు అత్యంత ధనవంతులు (అల్ట్రా హెచ్ ఎన్ ఐ లు) 19,877 ఉంటే.. ఐదేళ్లలో వీరి సంఖ్య 25,217కు పెరుగుతుందనే అంచనాలను వెల్లడించింది.

**దేశంలో ధనవంతుల సంఖ్య భారీగా..**

ఇక్కడే ఒక డౌట్ రావొచ్చు. ఇంతకూ బిలియనీర్లను ఎలా లెక్కిస్తారు? అని. బిలియన్ డాలర్లు అంతకు మించిన సంపద ఉన్న వారిని బిలియనీర్లుగా చెబుతారు. అదే 30 మిలియన్ డాలర్లు.. అంతకు మించిన ఆస్తులు ఉన్న వారిని అల్ట్రా హెచ్ ఎన్ ఐ లు (అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్) సరళంగా తెలుగులో వాడుక భాషలో చెప్పాలంటే.. అత్యంత ధనవంతులుగా వీరిని చెప్పవచ్చు. బిలియన్ డాలర్లు అంటే మన రూపాయల్లో రూ. 9,425 కోట్లు. ఇటీవల కాలంలో డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ మొత్తంలో మార్పు వచ్చింది. ఇక.. అత్యంత ధనవంతులుగా పేర్కొనే 30 మిలియన్ డాలర్లను మన రూపాయల్లో చెబితే రూ. 282 కోట్లుగా చెబుతారు. మన దేశంలో అత్యంత ధనవంతులు భారీగా ఉండటం తెలిసిందే.

**పెరుగుతున్న సంపద క్రియేషన్**

నైట్ ఫ్రాంక్ తన 20వ ఎడిషన్ ది వెల్త్ రిపోర్టు 2026లో ఆసక్తికర అంశాల్ని వెల్లడించింది. అంతర్జాతీయంగా.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నా.. వడ్డీ రేట్లు పెరుగుతున్నా.. అసమాన ఆర్థిక పరిస్థితులపై ఆందోళన నెలకొన్నప్పటికీ సంపద క్రియేషన్ అంతకంతకూ పెరుగుతున్నట్లు వెల్లడించింది. మన దేశానికి వస్తే టెక్నాలజీ.. ఇండస్ట్రియల్.. క్యాపిటల్ మార్కెట్ రంగాల్లో అసాధారణ స్థాయిలో సంపద క్రియేట్ అవుతున్నట్లు వెల్లడించింది.

**మూడో స్థానంలో భారత్**

దేశంలో అత్యంత సంపన్నులున్న మహానగరంగా ముంబయి నిలిచింది. అత్యంత ధనవంతుల జనాభా పరంగా భారత్ ప్రపంచంలోనే ఆరో స్థానంలో నిలవటం గమనార్హం. ఇక.. బిలియనీర్ల విషయానికి వస్తే గడిచిన ఐదేళ్లలో 58 శాతం పెరిగినట్లు వెల్లడించింది.
ప్రపంచంలో బిలియనీర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. అమెరికాలో 914 మంది ఉంటే.. చైనాలో 485 మంది ఉన్నారని.. భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు రిపోర్టు వెల్లడించింది. భారత్ తనను తాను మార్చుకుంటున్న విషయం రక్షణ విదేశాంగ రంగంలోనే కాదు.. సంపదలోనూ ఉందన్న విషయాన్ని తాజా రిపోర్టు వెల్లడించి

## ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

మొదటి తరువాయి

జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్‌కి టికెట్స్ ఇస్తాం. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.

## ఏరో హబ్‌గా.. తెలంగాణ

మొదటి తరువాయి

ఈ రంగంలో పెట్టుబడి పెట్టే సంస్థలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే విమానయాన రంగానికి సంబంధించిన పలు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటైన విషయాన్ని గుర్తు చేశారు. యువతలో సాంకేతిక స్కిల్స్ పెంచేందుకు ఆనంద్ మహీంద్రా బోర్డు ఛైర్మన్‌గా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని వెల్లడించారు.
టాటా గ్రూప్ సహకారంతో.. ఏరోస్పేస్ విభాగంలో కూడా స్కిల్ యూనివర్సిటీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఏరోస్పేస్ రంగానికి కావాల్సిన మానవ వనరులను యూనివర్సిటీ ద్వారా అందిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. స్కిల్స్‌కు సంబంధించిన అన్ని విభాగాలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తామని చెప్పారు. ఇప్పటికే స్కిల్స్ యూనివర్సిటీని అద్భుతంగా కొనసాగుతున్నదని వెల్లడించారు. మల్లేపల్లి ఏటీసీ సెంటర్‌ను సందర్శించాలని స్కై రూట్ నిర్వాహకులను కోరారు. అలాగే ఐటీఐలను టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. సిలబస్ కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా మారుస్తున్నామన్నారు. విద్యా ప్రమాణాలతో పాటు మౌలిక సదుపాయాలు పెంచబోతున్నామన్నారు. అలాగే.. ప్రతి విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ప్రభుత్వం ఖర్చు పెడుతోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే!

మొదటి తరువాయి

తామే అసలైన పార్టీ అని బీఆర్ఎస్ ఈ పోస్టు ద్వారా పరోక్షంగా స్పష్టం చేసింది. తమ పార్టీ బ్రాండ్‌కే ప్రజల్లో ఆదరణ ఉంటుందని, కొత్తగా వచ్చిన పార్టీకి కాదని చెప్పకనే చెప్పింది. రాష్ట్రంలో అసలైన తెలంగాణ వాద పార్టీ తమదేనని చాటుకునే ప్రయత్నం చేసింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి ఈ స్పందన వచ్చింది. దీంతో టీఆర్ఎస్ పేరు చుట్టూ తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

## కవిత పార్టీతో ఒరిగేదేమి లేదు

మొదటి తరువాయి

పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

### మే 5నుంచి
## బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

మొదటి తరువాయి



పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించదని అమిత్ షా హామీనిచ్చారు.

# కరీంనగర్‌లో ఒడిశాకి చెందిన కూలీ మహిళ ఆత్మహత్య



**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఒడిశా రాష్ట్రానికి చెందిన సిబరాత్రి కేటకి (26) అనే కూలి మహిళ కరీంనగర్ రూరల్ మండలంలోని చర్లభూత్కూరు గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడింది.మూడు నెలల క్రితం భర్తతో కలిసి ఇటుక బట్టీల వద్ద కూలి పనికి వచ్చిన ఆమె, గత కొన్ని రోజులుగా మానసిక సమస్యలతో బాధపడుతూ పనికి వెళ్లకుండా ఇంట్లోనే 9 నెలల పాపతో ఉండేది. ఏప్రిల్ 23 ఉదయం భర్త పనికి వెళ్లిన సమయంలో గదిలో చీరతో ఉరివేసుకొని ప్రాణాలు తీసుకుంది.స్థానికులు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించినా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయగా, తండ్రి తహసిల్ కేటాకీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మానసిక పరిస్థితి బాగాలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని, ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు.మహిళ వివాహం ఏడు సంవత్సరాల లోపు కావడంతో తాసిల్దార్ నరసింహారావు శవపంచనామా నిర్వహించి శవాన్ని శవపరీక్షకు పంపించారు. అనంతరం మృతదేహాన్ని తండ్రికి అప్పగించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతుల నిరసన




**హుస్నాబాద్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడంతో హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లి కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన ధర్నా నిర్వహించారు. రోజులు తరబడి కేంద్రాల్లోనే ఉండాల్సి వస్తోందని, ఎండలు తీవ్రంగా ఉండటంతో పాటు వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన గన్ని సంచులు అందించడంతో పాటు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రోజుకు కనీసం 3 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి, నాయకులు దొంతరబోయిన శ్రీనివాస్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కలర్ సత్తన్నకు తెలంగాణ ఉద్యమ సేవారత్న అవార్డు



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణానికి చెందిన కలర్ సత్తన్నకు హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా తెలంగాణ ఉద్యమ సేవారత్న అవార్డు అందజేశారు. హెచ్ ఆర్ పి ఎస్ కల్చరల్ ప్రోగ్రామ్స్ మరియు ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.అదే కార్యక్రమంలో కలర్ సత్తన్నకు షార్ట్ ఫిలిం నవ్వుల రారాజు అవార్డును కూడా అందజేశారు. ముఖ్య అతిథి ఉప్పల్ శ్రీనివాస్ గుప్త చేత అవార్డులు ప్రదానం చేయబడ్డాయి.ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త, హెచ్ ఆర్ పి ఎస్ కార్యవర్గ సభ్యులు, కళాకారులు, నాయకులు పాల్గొన్నారు.

### మంథనిలో నూతన సివిల్ జడ్జిగా అపర్ణ మల్లాది నియామకం



**మంథని, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పదవికి అపర్ణ మల్లాది బదిలీపై నియమితులయ్యారు. ఇంతకుముందు ఆమె రంగారెడ్డి జిల్లా మహేశ్వరం 17వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో జడ్జిగా విధులు నిర్వహించారు. గత సంవత్సరం నుండి ఖాళీగా ఉన్న మంథని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి స్థానం ఇప్పుడు అపర్ణ మల్లాది బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా న్యాయ వ్యవస్థలో ఈ నియామకం ద్వారా కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని న్యాయవర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ ఆధిపత్యం

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరపాలక సంస్థలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో ఐదు స్థానాలను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంది. మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. బీజేపీ అభ్యర్థులకు పార్టీ సభ్యులతో పాటు ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా మద్దతు తెలపడంతో ఐదు స్థానాలు ఏకగ్రీవంగా బీజేపీకి దక్కాయి.ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, చిగిరి వెంకటమ్మ, ఎలగందుల నందకుమార్, మైనారిటీ కోటాలో బల్బీర్ సింగ్, అఫీజా బేగం ప్రమాణ స్వీకారం చేశారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ విజయం రాజకీయంగా బీజేపీది కాకుండా నగర ప్రజలదని, కో-ఆప్షన్ సభ్యుల సేవలు నగర అభివృద్ధికి కీలకమని అన్నారు. ఆర్యవైశ్య సంఘానికి చెందిన కన్న కృష్ణ ఎన్నికపై సంఘ ప్రముఖులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్, మేయర్ కొలగాని శ్రీనివాస్,



డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమరవెల్లి వెంకటేశం, కన్న కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.అదే సమయంలో ఎలగందుల నందకుమార్ నియామకంపై ప్రజలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం, సిద్ధాంతం కోసం నిరంతరం పనిచేసిన నాయకుడిని గుర్తించి కో-ఆప్షన్ సభ్యునిగా అవకాశం కల్పించారని అభినందించారు.ఇక ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాతకు సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య పేదల కోసం కార్పొరేషన్ నిధులు కేటాయించాలని కూడా కోరారు.ఈ విజయాలతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ బలం మరింత పెరిగిందని, కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో నగరాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతుల సంక్షేమం కోసం కరీంనగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని మార్కెట్ కమిటీ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సోమిడి వేణు ప్రసాద్, కొంపల్లి శ్వేత రమణ్, సీఈఓ రమేష్, లక్ష్మణాచారి, రైతులు పాల్గొన్నారు. పాలకుర్తి మండలంలోని రామారావుపల్లి, రాణాపూర్ గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపల్లి తిరుపతి ప్రారంభించారు. రైతులకు గ్రామస్థాయిలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి నేరుగా మిల్లులకు తరలించే విధానాన్ని అమలు చేస్తామని



ఆయన తెలిపారు. తూకంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్లు జరగాలని, రైతుల పట్ల హుందాగా వ్యవహరించాలని ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 17వ డివిజన్ రాణిపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రైతులకు మరింత సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కేంద్రాల ప్రారంభంతో రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించి మద్దతు ధర పొందే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.

# ఆర్టీసీ విలీనం కార్మికుల దశాబ్దాల కల సాకారం

**హుస్నాబాద్/ కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక నెరవేరింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, 11 శాతం పీఆర్సీని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం యావత్ తెలంగాణ కార్మిక లోకాన్ని కలచివేసిందని, ఆయన కుటుంబానికి జేఏసీ తరఫున సానుభూతి వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో వారి కుటుంబానికి రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్మిక సంఘాల



ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆర్టీసీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఎంపీ రెడ్డి అన్నారు.కరీంనగర్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వన్ డిపో వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కార్మికులకు మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులకు ఇది చారిత్రక రోజు. గత పాలకులు మాటలు చెప్పి మోసం చేసినా, మా ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలిచింది. విలీనం, పీఆర్సీ అమలు కార్మికుల భవిష్యత్తుకు వెలుగులు నింపాయి అని అన్నారు.ఆర్టీసీ కార్మిక నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వంలో విలీనం అంటే ఉద్యోగ భద్రత, 11% పీఆర్సీ అంటే మా పిల్లల భవిష్యత్తు. మా కుటుంబాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూనియన్ ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నమూనా భవనాన్ని ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే

**ఆమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా భవనాన్ని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆయన కొబ్బరికాయ కొట్టి ఇంట్లోకి అడుగుపెట్టారు. అనంతరం నమూనా భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్,




మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఎర్రవోలు మహేష్, డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, కండె పాండురంగయ్య, అంజయ్య గుప్తా, రమేష్, యాదయ్య, రవీందర్, వెంకట్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సంపత్, మొక్తల వెంకటయ్య, గుర్రం కేశవులు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్, ఖాదర్ ఖాద్రి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ డిమాండ్

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నగరంలోని రాంచంద్రాపూర్ కాలనీ పరిధిలోని సర్వే నంబర్లు 948, 956, 957, 958, 959, 961లలో అక్రమంగా ఇంటి నంబర్లు పొంది, వాటిని ఆధారంగా చేసుకుని డాక్యుమెంట్లు సృష్టించి నిర్మాణాలు చేపడుతున్నారని మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా తెలిపారు. కొంతమంది మున్సిపల్ లైసెన్స్ ఇంజనీర్లు, బిల్డర్లు, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ అధికారుల సహకారంతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మోమిన్‌పూర్ గోదాం గడ్డ రోడ్ నంబర్ 3లో ఇంటి నంబర్ 8-3-447/1, రాంచంద్రాపూర్ కాలనీ రోడ్ నంబర్ 13లో ఇంటి నంబర్ 8-3-294/3/1/1 వద్ద పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు



జరుగుతున్నాయని ఉదాహరణగా పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలు ప్రణాళికబద్ధమైన నగర అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని, ప్రభుత్వానికి రావలసిన పన్నులు, ఫీజులు, చట్టబద్ధ ఆదాయాలు కూడా కోల్పోతున్నాయని ఆయన అన్నారు. ప్రజాప్రయోజన దృష్ట్యా విచారణ కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్లు, లేఅవుట్ అనుమతులు, నిర్మాణ అనుమతులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆయన కోరారు. అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఎ.వి. రమణ తన వినతిపత్రంలో జిల్లా కలెక్టర్‌ను అభ్యర్థించారు.

# అక్రమంగా మొరం తరలింపుపై కఠిన చర్యలు

**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులో తెనాలి వద్ద నుండి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని రెండు టిప్పర్ లారీలలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఉదయం 5 గంటల సమయంలో తీగలగుట్టపల్లి గ్రామం వద్ద లారీలను అడ్డుకున్న పోలీసులు వాటిని సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. లారీ యజమాని, ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు. ఇకపై ప్రభుత్వ అనుమతి లేకుండా తెనాలి మరియు పరిసర ప్రాంతాల నుండి మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ పోలీసులు హెచ్చరించారు.



## తానేదారిపల్లిలో వీధి స్తంభాల ఏర్పాటు



**మర్రిగూడ, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాంరెడ్డి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తానేదారిపల్లి గ్రామంలో వీధిలైట్ల కోసం కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ లపంగి నరసింహ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, కరెంట్ లైన్మెన్ వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్జీవోల సంఘం సమక్షంలో అదనపు కలెక్టర్‌కు ఘన సన్మానం

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : కరీంనగర్ జిల్లాకు ఇటీవల బదిలీపై విచ్చేసిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ నాయకులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లా పరిపాలనలో ఆయన విశాల అనుభవం, పారదర్శక విధానం, ప్రజా సంక్షేమంపై కట్టుబాటు కరీంనగర్ జిల్లాకు మేలు చేస్తుందని సంఘ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులతో సమన్వయం కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, డిఎస్ఓ నర్సింగ్రావు, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మేందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, రూరల్ అధ్యక్షుడు కోడూరి వాస్తవిక్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు సునీత, అస్గర్ అలీ, సబిత, రమేష్, కరుణాకర్, లవ్ కుమార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనపై క్షేత్రస్థాయి అవగాహన సదస్సు



**మర్రిగూడ, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం జరిగింది. చివరి రోజున సిబ్బంది పలు ఇళ్లలో నమూనా సర్వే నిర్వహించి గణనపై ఆచరణాత్మక అవగాహన పొందారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పాల్గొని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బీఆర్ఆర్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ సందర్శించారు. 2026 సంవత్సరానికి ప్రపంచ మలేరియా దినోత్సవ నినాదం మలేరియాను అంతం చేసే దిశగా కృషి -- ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం తప్పక చేయాలి అనే సందేశంతో కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించగా, డాక్టర్ వెంకట రమణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తరువాత జరిగిన



సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం, వణుకు, అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ, డబ్ల్యుహెచ్ఓ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా, పీఓఎంహెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియా, ఎన్సిడీ పీఓ డాక్టర్ విప్లవశ్రీ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పద్మజ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించాలి: బాబా




**ఆమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించాలని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు బాబా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరుతూ, “జిల్లా, డివిజనల్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రాల్లోనే అధికారుల సమక్షంలో సమస్యలు పరిష్కారం కావడం ప్రజలకు మేలు చేస్తుంది. రాజకీయ భేదాలు లేకుండా ప్రజాహితం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉంటే మరింత ప్రయోజనం కలుగుతుంది” అని ఆయన అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 3:30 నుంచి 7:30 వరకు దర్బార్ నిర్వహించాలని సూచించారు.

# అభివృద్ధి జోరు.. రూ.2 కోట్ల 15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు

**-ఇబ్రహీంపట్నం అభివృద్ధికి రూ.2 కోట్ల 15 లక్షల వరాలు**

**రంగారెడ్డి జిల్లా , ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదు అయ్యింది. ఇబ్రహీంపట్నం మండలంలో రూ. 2 కోట్ల 15 లక్షలతో పనులను ప్రారంభం. నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు మౌలిక వసతుల





అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ సంకల్పమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భారీ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు మండల రూపురేఖలను మార్చనున్నాయని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తూ ఇబ్రహీంపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై హర్షం



**ఆమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె పాండురంగయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వైశ్యులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కండె పాండురంగయ్య మాట్లాడుతూ.. ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించనున్న వేడుకలు సమాజానికి ఆనందాన్ని, ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. కీలక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక జీఓ విడుదలకు కృషిచేసిన తెలంగాణ ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, పంచాయతీరాజ్, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆమనగల్లు ఆర్యవైశ్య సంఘం తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వీరబొమ్మ రామ్మోహన్, అర్థం లక్ష్మయ్య, మెండం చంద్రశేఖర్, బీక్కుమాండ్ల శ్రీను, జూలూరి సతీష్, పాపిశెట్టి అరవింద్, పసుపుల జగన్, వీడియాల రవి, బొజ్జ నర్సింహా, ఉప్పల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం

### - 400 మందికి పంపిణీ



**ఆమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న అంబలి కేంద్రం శనివారం క్లబ్ అధ్యక్షులు కె. గోవర్ధన్ రెడ్డి సువర్ణ దంపతుల వివాహ వార్షికోత్సవము సందర్భంగా కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలను విస్తృతపరుస్తామన్నారు. రాగి జావా అంబలి కేంద్రానికి అపూర్వ ఆదరణ లభిస్తుంది అన్నారు. బాటసారిలకు ప్రయాణికులకు రోడ్డు మార్గాన వెళ్లే వారికి అంబలి కేంద్రము ఎంతో దోహదపడుతుందన్నారు. అంబలిలో విటమిన్ 'సి' ఉంటుందని ఎండలు విపరీతంగా పెరగడం రాగి జావా త్రాగడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సేవా కార్యక్రమాలను సహకరిస్తున్న క్లబ్బు సభ్యులను ఆయన అభినందించారు. 400 మంది అంబలి అందజేసినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.

## రైతులకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్



**ఆమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం దిగుబడి పెరిగిందని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ధాన్యం కొనుగోళ్ల కేంద్రంను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమం కోసం బోనస్, రైతు బంధు, ఎరువుల అమ్మకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ధాన్యం కటింగు లేకుండా కొనుగోళ్లు జరుగుతున్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నగదు బ్యాంకు అకౌంటులో జమ అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, కండె పాండురంగయ్య, అంజయ్య గుప్తా, రమేష్, యాదయ్య, రవీందర్, వెంకట్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సంపత్, కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్, ఎర్రవోలు మహేష్, మొక్తల వెంకటయ్య, గుర్రం కేశవులు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్, ఖాదర్ ఖాద్రి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై న్యాయ విజ్ఞాన సదస్సు

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాల్య వివాహం అనేది కేవలం చట్టవిరుద్ధమైన పెళ్లి మాత్రమే కాదు, అది బాలికల ఆశల సమాధి అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పేర్కొన్నారు. నల్సా రూపొందించిన ఆశ-2025 మార్గదర్శకాలపై కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాలతో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, చిట్టి చంద్రప్రకాశ్ రెడ్డి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి. స్వరూపరాణి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఆశ-2025 కేవలం చట్టపరమైన పత్రం కాకుండా ఆడబిడ్డలకు రక్షణ కవచమని అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ఎస్ఓపి ఆధ్వర్యంలో భారీ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల ప్రాణాపాయం, విద్యావకాశాలు కోల్పోవడం వంటి అంశాలను వివరించారు.




బాల్య వివాహ నిషేధ చట్టం -- 2006 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు అబ్బాయిలకు వివాహం జరపడం నేరమని, అలాంటి వివాహాలను ప్రోత్సహించినా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఆడపిల్లలను చదువులో ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేర్చడం తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల గురించి సమాచారం ఇవ్వడానికి 1098 (చైల్డ్ లైన్) లేదా 15100 (లీగల్ ఎయిడ్) టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. జిల్లా కోర్టులోని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు కీర్తి శ్రీధర్, నాజియా కుతీజా, సమతా రాణి, అనూష రెడ్డి, నజియా సుల్తానా, అర్చన, ప్రియాంక, డియంసి శ్రీవాణి, సీఓలు సునీత, మానస, పద్మతో పాటు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని

**శీర్షిక:**-దీన దయానిధి కరుణాల వాణివి మా తల్లి నీవేనమ్మా
**ప్రక్రియ :**-భక్తిగీతమాలిక
**పల్లవి:**- దీన దయానిధి కరుణాల వాణివి మా తల్లి నీవెనమ్మా..
ఆశ్రిత భక్తుల మొరనాలింపగ వేగమె రావ శ్రీ వాసవాంబ//2//

"దీనధయానిధి"

**చ:**-ధరణిల వెలసిన ధర్మరూపినివి
భువి నేలుటకై రావమ్మా//2//
మహిషాసురుని మర్ధన జేసిన శ్రీ కాళికాంబవు నీవమ్మా

"దీనదయానిధి"

**చ:**-కుసుమ నాథులకు ముద్దుబిడ్డవై
శ్రీ పెనుగొండన వెలసితివే//2//
గోమతు వాసుల కులదేవతగా ఇలలో నీవే నిలచితివే



"దీనదయానిధి"

**చ:**-ఆర్యవైశ్యుల ఆడబిడ్డవై
ఈ యుగమందున నిలచితివే//2//
ఆర్యవైశ్యులు అందరు కూడి
నీ సేవకై ఇచట నిలబడిరే

"దీనదయానిధి"

వాసవి కన్యకా పరమేశ్వరి దేవతాభ్యోం నమః

జై వాసవి జై జై వాసవి

**పేరు :**-పుల్లూరి నాగేశ్వర్
కవి,రచయిత,గాయకులు
**ఊరు:**- కాటారం,జయశంకర్ భూపాలపల్లి జిల్లా



# కాంగ్రెస్ తోనే సొంతింటి కల సాకారం

**అమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరిందని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని శంకర్ కొండ తండాలో లబ్ధిదారులు విజయ బాలు దంపతుల పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. పేదోడి సొంతింటి కల సాకారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా



ప్రభుత్వం ప్రతి పథకాన్ని పారదర్శకంగా అందిస్తుందని సూచించారు. రూపాయి అవినీతికి తావు లేకుండా, పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యుడు బాలాజీ సింగ్, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు, మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, హౌసింగ్ పీడీ, డీఈ శైలజ, ఏఈ శాలిని ఎంపీడీఓ కుసుమ మాధురి, సర్పంచ్ మండ్లి రాములు, ఉప సర్పంచ్లు జ్యోతి, విజయ్ రాథోడ్, వార్డు సభ్యులు జైపాల్, జ్యోతి, పాండు, సుశీల, రాజు, దీంప్లీ నాయకులు గుర్రం కేశవులు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, ఎంగలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**వెల్దండ, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహాత్మా గాంధీ కాలనీలో నాలుగు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్, డిసిసి ఉపాధ్యక్షుడు భూపతి రెడ్డి పాల్గొన్నారు. తరువాత రాఘాయపల్లి గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇండ్ల



గృహప్రవేశం, గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్టకు ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి లకు ఆహ్వానం



**ఆమనగల్లు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామంలో మే 1న జరిగే శ్రీ శనీశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టకు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లను ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. ఆమనగల్ పట్టణంలో శనివారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు ఆధ్వర్యంలో ముర్తుజపల్లి గ్రామానికి చెందిన నాయకులు శ్రీధర్ రెడ్డి నరేందర్ రెడ్డి వెంకట్ రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా ముత్తుజపల్లి గ్రామంలో జరిగే శనీశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పున ప్రతిష్ట. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ వారికి ఆహ్వాన పత్రికలు అందించారు.

## జాగృతి స్టీల్ పరిశ్రమలో కార్మికుడి దుర్మరణం




**షాద్‌నగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నందిగామ మండలం వీర్లపల్లి శివారులోని జాగృతి స్టీల్ పరిశ్రమలో శుక్రవారం ప్రమాదవశాత్తు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు ఉమేష్ (27) మృతి చెందాడు. స్టీల్ కూలింగ్ కోసం వాడే హాట్ వాటర్ సంప్‌లో పడిపోవడంతో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. పరిశ్రమ యాజమాన్యం మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు. వలస కార్మికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నా, యాజమాన్యాలు కుటుంబాలతో రాజీ కుదుర్చుకుని తప్పించుకుంటున్నాయన్న చర్చ సాగుతోంది. ఈ ఘటనపై నందిగామ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

## కవిత ఆవిర్భావ సభకు మహేశ్వరం నుండి భారీగా తరలిన జనం



**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జరుగుతున్న కవిత నూతన పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, యువజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్ ఆధ్వర్యంలో జెండాలు ఊపుతూ ఉత్సాహంగా పయనం అయ్యారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, "ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కవితక్కకు పేద ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉంది. రాబోయే రోజుల్లో ఆమె రాష్ట్ర పగ్గాలు చేపట్టి ముఖ్యమంత్రి అవడం తథ్యం. ప్రజల ఆకాంక్షల మేరకే ఈ కొత్త పార్టీ ఆవిర్భవించింది" అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించాయని విమర్శిస్తూ, కొత్త పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాయకంటి జగన్ శివరామకృష్ణ, ఇందిరమ్మ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐఖ్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా అమర్ నాథ్



**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐఖ్యవేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా గాజర్ల అమర్ నాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య నియామక పత్రాన్ని అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అమర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## ఉద్యోగుల సమస్యలపై టీజీఈ జేఏసీ అత్యవసర సమావేశం





**హైదరాబాద్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉద్యోగుల ముఖ్యమైన డిమాండ్లపై విస్తృతంగా చర్చిస్తూ టీజీఈ జేఏసీ అత్యవసర సమావేశం జరిగింది. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతర ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. త్వరలోనే అత్యంత సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం

-ఎమ్మెల్యే విజయరమణారావు





**ఎలిగేడు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతులు కష్టపడి పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని ప్రతి చివరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఎలిగేడు మండలంలోని ధూళికట్ట, ఎలిగేడు, నారాయణపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. యాసంగిలో ఎకరాకు 32--37 క్వింటాళ్ల వరి దిగుబడి రావడం రైతులకు లాభదాయకమని పేర్కొన్నారు. మండలంలో రైతు రుణమాఫీ కింద 2705 మందికి రూ.20 కోట్లు, సన్న వడ్లకు 2375 మందికి రూ.11.40 కోట్లు, రైతుభరోసా కింద 7652 మందికి రూ.5.62 కోట్లు ఖాతాల్లో జమయ్యాయని, మరో రూ.3 కోట్లు పడాల్సి ఉందని తెలిపారు. పంటమార్పిడి విధానం అవలంబిస్తే లాభదాయకంతో పాటు భూసారం పెరుగుతుందని రైతులకు సూచించారు. "రైతులను రాజులుగా చేయాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, సర్పంచులు కప్పల ప్రవీణ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, రంగు, లత శ్రీనివాస్ గౌడ్, మారం కొమురయ్య, మద్దెల రమాదేవి సంపత్, గోపు రజిత లక్ష్మారెడ్డి, ఉపసర్పంచులు ముంజం నరేష్, మేచినేని అండాలు, ఐకెపి ఎపిఎం గీత, సహకార సంఘాల ఇన్‌చార్జ్‌లు అనిల్ కుమార్, అహమ్మద్ అలీ, సీఈవో కేశెట్టి విక్రమ్, కాంగ్రెస్ నాయకులు నరహరి సుధాకర్ రెడ్డి, బాలసాని పరశురాములు గౌడ్, పుల్లారావు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## రైతుల కోసం ఎండను లెక్కచేయని ఎమ్మెల్యే



ఎమ్మెల్యే విజయ రమణారావు కు స్వాగతం పలుకుతున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు



**ఎలిగేడు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తీవ్ర ఎండను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గ్రామాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, ఎలాంటి కోతలు లేకుండా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎక్కడ ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, అధికారులు తక్షణమే ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నారని గ్రామాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## మరమ్మత్తు పనులు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే బీఎల్ఆర్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మరమ్మత్తు పనులను శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ శనివారం పరిశీలించారు. మున్సిపాలిటీ, ఆర్అండ్ బీ, ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి పనులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "లబ్ధిదారులకు త్వరలో ఇళ్లను పంపిణీ చేయాలి. అందుకే పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి. రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్వో, మున్సిపల్ కమిషనర్, ఆర్అండ్ బీ, ఎలక్ట్రికల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎంజే మార్కెట్‌లో ఆటో డ్రైవర్ల ఆందోళన



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎంజే మార్కెట్ చౌరస్తాలో శనివారం సిటీ ఆటో డ్రైవర్లు భారీగా ఆటోలు నిలిపివేసి ఆందోళన చేపట్టారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ, "సిటీ ఆటో కొనాలంటే 5--6 లక్షలు పెట్టి కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నాం. కానీ ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరలో ఆటోలు తీసుకువచ్చి నగరంలో నడపడం వల్ల మా జీవనోపాధి దెబ్బతింటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల ఆటోలు నగరంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళన కారణంగా చౌరస్తాలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

## మలేరియా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ఎలిగేడు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టినా మాట్లాడుతూ, "మలేరియా వ్యాధి ఆడ అనాఫీలస్ దోమ ద్వారా వస్తుంది. నీరు నిల్వలేకుండా చూడాలి. కూలర్లలోని నీటిని తరచూ మార్చాలి. సాయంత్రం 4--6 గంటల మధ్య దోమలు ఎక్కువగా వస్తాయి. వేప ఆకు పొగ పెట్టడం, కిటికీలు మూయడం, దోమతెరలు వాడడం ద్వారా మలేరియా నివారణ సాధ్యమవుతుంది" అని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మణ్, నాగమణి, స్టాఫ్ నర్స్ స్వప్న, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

### గీతా కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి: అంజిగౌడ్



**ఎలిగేడు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ధూళికట్ట గ్రామానికి చెందిన గీతా కార్మికుడు భూసారపు కొమురయ్యగౌడ్ (58) ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి కాలువిరిగిపోవడంతో ఆసుపత్రిలో శస్త్రచికిత్స అనంతరం ఇంటికి చేరాడు. ఈ సందర్భంగా మోకుదెబ్బ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్, రాష్ట్ర న్యాయసలహాదారు చీకటి సంతోష్ గౌడ్ ఆయనను పరామర్శించారు. గీతా కార్మికుడికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలుసాని పరశురాములు గౌడ్, నాయకులు అంజిబాబు గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, రావుల స్వామి గౌడ్, పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నీలగిరి- సాహితీ సంగమం

## శీర్షిక:- తెలుగు-వెలుగు
### ప్రక్రియ :- పద్యం

సీసం

తల్లి బడిన మనము తన్మయత్వముతోడ
మాటలాడెడి భాష మాతృభాష
మనసునందు కలుగు మనదు భావములను
పరులకు తెలిపేడు భాష నిదియె
తెలుగుదేశములందు తెగులుపట్టినయట్లు
తెలుగుకు విలువేది తెలుసుకొనుడు
ఆంగ్ల మాధ్యమమును నాదరించగ నేడు
లెస్సయైన తెలుగు లెస్సునయ్యె

ఆటవెలది

పరులభాషనేర్వు ప్రజ్ఞను సాధించు
మాతృభాషనెపుడు మరువబోకు
ఇంటగెలిచి పిదప ఇలలోన వెలుగొందు
మరచిపోకు మయ్య మనదు తెలుగు

విజయ్రప్రసాద్ నలుమాసు
కరీంనగర్-తెలంగాణా

## శీర్షిక. బాలరామ

ఆటవెలది
భార్య యందు ప్రేమ బాగుగా నున్నను
కాపురమ్ము సాగు కలత లేక
భార్యయున్న భర్త భాగ్యవంతుడునౌను
భక్త పారిజాత బాల రామ

భర్త యందు ప్రేమ బలముగానున్నను
కలత చెంద బోదు కాంతరమణి
భర్త కలిగి యున్న భార్య సుగుణశీలి
భక్త పారిజాత బాలరామ

భ్రమలు వద్దు నీకు బలగమందు నరుడా
కాకి బలగ మంత కనుము నిజము
నిప్పులాంటి నిజము నిలలోన నిదియేను
భక్త పారిజాత బాల రామ

పేరు. జేపీ రావు పాటిల్
ఊరు భైంసా

## అంశం : గో ఆధారిత వ్యవసాయం

ప్రకృతి వ్యవసాయం
ప్రపంచానికి అవసరం

ఐదు అంచెల వ్యవసాయం
మన ఆయుసుకు సాయం

గోమాత సాయంతో వచ్చింది భూమాతకు బలం
భూమాత ద్వారా వచ్చింది గోమాతకు బలం

అవు అంచిందిన జీవామృతం ఉండగా
అడ్డమైన ఎరువులు ఇంకెందుకు దండగా

అమృతం కురిసిన నెలలో రైతు నేస్తాలు చేరాయి
అనవసర చీడలను నిలిపి రైతుకు సాయం చేశాయి

అవు ద్వారా అద్భుతాన్ని సృష్టించవచ్చు
గోవు ద్వారా గొప్ప విజయాలను సాధించవచ్చు

గో ఆధారిత వ్యవసాయం గొప్ప జీవాన్ని అందించెను
గోలీలు లేకుండా బ్రతికే అలవాటును నేర్పించెను

సహజ పంటలు తిన్న మనస్సు సహృదయాన్ని చూపెను
సహజంగా బ్రతికే జీవిని ఉన్నతంగా నిలిపెను

పేరు : వి.అశోక్
నారాయణ పేట
కలం పేరు : రత్న

## స్వయంవరము

ఆ.వె.
చేరవేసెనంత సీతాస్వయంవర
మనెడి వార్త లోకమునకు దెలియ
చక్రవర్తియైన జనకమహారాజు
తన కుమార్తె సీత మనమునెఱిగి!!
....
ఆ.వె.
శివుని ధనువు నెవరు చేయెత్తి విఱచునో
సీతనిచ్చి పెండ్లి జేతుననియు
వాసిగాను తాను ప్రకటించ రాజ్యాన
రాజులంత వచ్చి రయము వ్రాలె
...
ఆ.వె.
ధనువు నెత్తబోయి ధరణిపై గూలగా
చూచువార్కి కొంత శోషవచ్చె
కదపలేనివారు కడకు వైదొలగిరి
సాహసింపలేక చతికిలబడి!!
....
ఆ.వె.
బాలుడతడు గాదు బహుపరాక్రమమున్న
శూరుడతడయోధ్య సుందరుండు
లేచి నిలిచెను యువరారాజు
రాముడు
గురుని యాజ్ఞను గొని కొట్ట ధనువు!!
....
ఆ.వె.
ఎడమచేత విల్లు నెత్తగా రాముండు
ధ్వని తరంగములకు దద్దరిల్లె
ముక్కలయ్యె ధనువు మూర్ఛిల్లె సభయంత
వరుని దరికిజేరె వధువు సీత
....
కం.
పూమాలను తానెత్తియు
రాముని మెడలోన వేయ, రమణిని జూడన్
మోమున నగవులు మొలిచెను
రామా సీతాస్వయం వరమ్మిదె జూడన్!!
....
*తిప్పారపు లక్ష్మీనర్సయాచార్యులు వెదిర*

## గణేష్ స్తుతి

ఆ వె
దంతిదేవ! నీకు దండశతంబులు
జేసి,వేడుచుంటి! చేయు పనులు
సఫలమొనరగాను చక్కంగ జేయగ!
భక్తి కొలది కొలుతు భక్త వరద!
ఆ. వె
జ్ఞానమూర్తివీవు జ్ఞానప్రదాతవు
శక్తిరూపమీవు శక్తిధరుడ
శతకరచన చేయ శక్తినిమ్మనుచును
భక్తి కొలది కొలుతు భక్తవరద!
ఆ. వె
విజయమిమ్మనుచును విన్నవించుకొనుచు
మిమ్ము వేడుచుంటి మీననేత్ర
కరుణ జూపుమయ్య కామిత వరదుడా!
భక్తి కొలది కొలుతు భక్తవరద!
తే. గీ
ప్రణతులర్పింతు జేగొను ప్రథమపూజ్య
గరికతో నిను బూజింతు గజవదనుడ
శక్తికొలదినే సేవింతు శక్తిధరుడ
భక్తి కొలది కొలుతునయ్య భక్తవరద!
ఆ.వె
అమ్మ బొమ్మచేయ నరుడైన రూపంబు
పొందినట్టి నీకు పూజసేయ
నాదు కోర్కెదీర్చి యాదరించగరావె
భక్తి కొలది కొలుతు భక్త వరద!

డా!! జి భవానీ కృష్ణమూర్తి
హైదరాబాద్

## శీర్షిక..భరతమాత
## పద్యం..ఆటవెలది

జగతి నందు వెలిగె జనని భారతి కీర్తి
పుణ్యచరితలంత పుడమి మెరియ
మాత స్వేచ్ఛ గోరి మరణమొందినవారి
త్యాగ చరిత నేడు ధరణి వెలిగె!

శాస్త్ర జ్ఞాన రాశి సకలజగతి నిల్పి
సంప్రదాయ రీతి సొంపుగూర్చ
కళల తోడ తల్లి ఖ్యాతినే నొందుచున్
విశ్వమందు నిలిచె శాశ్వతముగ!

దశదిశలన ప్రాకె తల్లి భారతి కీర్తి
తనయులంత గూడి తరుమ రిపుల
కష్టకడలి దాటి కమనీయ రూపుగన్
దేశచరితయంత యశమునొందె!

అడుగడుగున గల్లు నాటుపోట్లనునన్ని
దాటి స్వేచ్ఛ తోడ ధరణియందు
జ్ఞానదేవతగను జగతికాదర్శమై
భవ్యముగను వెల్గె భరతమాత!

భిన్నతత్వమంత చిన్నభిన్నము జేసి
ప్రజల మదిని నిల్పె ప్రాభవంబు
కలతలన్ని తొలగి కడునేకతగ నిల్చి
భరతమాత పేరు పరిఢవిల్లె!

పేరు..కొంటికర్ల లలిత
ఊరు..ధర్మపురి

## శీర్షిక :విసన కర్ర
### ప్రక్రియ :-కవిత

తాటియాకుల తోడ పింఛమై వెలసింది
చేతి విసనకర్ర చిరుగాలిని పంచింది.
మండు టెండను కాస్త మాయం చేసింది.
చల్ల గాలితో జనులను సేదతీర్చింది.

ఆ తాటాకుల్లో బామ్మ నవ్వు పదిలం.
విసుగు పుట్టనీయని వేసవి మధ్యాహ్నం.
రామనవమి పందిట్లో మరల సాక్షాత్కారం.
ప్రతి ఒక్కరి చేతుల్లో పులకరించిన వైనం.

ఆనాటి పెళ్లిళ్ళల్లో ఉచిత పంపిణీ విధానం.
నెమలీకల విసన కర్ర దైవాలకు సొంతం.
కరెంట్ లేని రోజుల్లో జనహస్త భూషణం.
విసన కర్రతో మన బాల్య జ్ఞాపకాలనేకం.//

పేరు: టి. వి. యెల్. గాయత్రి.
ఊరు: పూణే. మహారాష్ట్ర.
--------------------------

## ఆ!!వె ప్రహేళిక

కుండనుండు కూడు కుక్క నోటను జూడ
బొక్క చెవులపిల్లి బుజ్జగించి
పులినిజంపె నక్క బూరుగు పక్కిని
పట్టె వలను జిక్కె పావురములు!!

నులకమంచముండు వలనొప్ప కొలనులో
కలువలుండు కాఫి కప్పులోన
పాలము నుండు పంట పొలతి కొప్పున
జేరు
మాల విరుగు మనసు మాటలనిన!!

కాకినాడ కాజ కడుపుబ్బ నవ్వించు
జోకరులిల తిరుగు జోరువాన
లోన దున్న పోతు మానవలయు మందు
తాగుబోతు చల్ల ద్రావ చలువ!!

సర్దుబాటు మేలు చలివేంద్రపున్నీరు
ద్రావు జింకపిల్ల తల్లియొడిని
జేరు పూలు బూయు బీరతీగన తాటి
కల్లుముంత తీపి కడకు తినర!!

దారిలోన నడుచు దాహమ్ము దీర్చును
బావి ఫలములొసగు పాదపమ్ము
పాటపాడు సీత ప్రాణమ్ము దీయును
చిరుత విద్య నొసగు గురువు కృష్ణ!!

గడ్డం కృష్ణారెడ్డి సూర్యాపేట!!

## శీర్షిక: భారతీయ బంధములు, విలువలు
### ప్రక్రియ: పద్యము

సీసము:
భారతీయత మన వసుధన నడతకు
మూల ధనము విడబోకుమండి
కలిసి సాగిన చాలు!కలిగించు శాంతిని!
యప్పుడే సాధ్యమా నందమిలను
విశ్వశాంతియు లేక వెలుగులు నిండునే
వేరు విధము లేదు! వినుమ నరుడ!
నిదుఅను వీడుమ నిండుగ నవ్వుచు
పారమును గొనుమా పట్టు కొనుమ!
తేటగీతి:
ఉమ్మడి కుటుంబములె మన యునికి గాద!
యీ నిజములను మరచుచు నెగరి పైకి
తుదకు తేలి నొంటరిగ యే తోడు లేక
వ్యథలు మిగిలించు కొనిరిగా భరత సుతులు!

ఇరువంటి నాగ దుర్గా మాధురీ దేవి [నాగిని]
భాగ్యనగరము

## ప్రభుత్వ విప్‌కు వినతిపత్రం అందజేసిన టీజీహెచ్ఎ ప్రతినిధులు



**ఎలిగేడు, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శివపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఆయన నివాసంలో తెలంగాణ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ అసోసియేషన్ (టీజీహెచ్ఎ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం విద్యా వ్యవస్థలో గెజిటెడ్ హెచ్ఎంలకు పదోన్నతి అవకాశాలు లేకపోవడంతో, డీవైఈవోలు, డైట్లెక్చరర్లు, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, బీఈడీ కాలేజీ లెక్చరర్లు, ఎస్ఐఈటీ, ఎస్సీఈఆర్టీ వంటి కీలక సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని వారు కోరారు.ఇటీవల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసిన నేపథ్యంలో ముందుగా బదిలీలు, తరువాత పదోన్నతులు అనే క్రమంలో సమగ్ర షెడ్యూలు విడుదల చేయించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే విజయరమణారావు స్పందిస్తూ, “ఈ అంశాలపై స్వయంగా సీఎంతో చర్చించి అనుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీజీహెచ్ఎ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాను చంద్రప్రకాష్, ముఖ్య సలహాదారు డాక్టర్ పార్వతి సత్యనారాయణ, రాష్ట్ర బాధ్యులు పల్లెపాటి వేణుగోపాలరావు, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీనివాస్, రఘునందన్ చారి పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారిగా తాండ్ర రవీందర్



**ఇబ్రహింపట్నం , ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారిగా యాచారం మండల బీజేపీ మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో యాచారం మండల బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేశారు. బీజేపీ పార్టీ లో తనదైన ముద్ర వేసుకున్న తాండ్ర రవీందర్ కు బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారిగా నియమించినట్లు రవీందర్ తెలిపారు. తనపై నమ్మకంతో ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారిగా పదవిని అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యాచారం మండలం లోని పలువురు బీజేపీ నేతలు రవీందర్ కు హార్దిక శుభాకాంక్షలు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్



**ఇబ్రహింపట్నం , ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం అవుతాయని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త 9,10 వార్డుల్లో సిసి రోడ్డు పనులను సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ , ఉపసర్పంచ్ దేంది మధుకర్ రెడ్డి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య ,స్థానిక వార్డు సభ్యులు ఆలంపల్లి మహేష్ ,కలకొండ పద్మ బీరప్ప , వంగూరి మనోహర జంగయ్య , అండేకార్ అనిల్ తదితరులు ఉన్నారు.

## ఎన్సీసీలో చందా శ్రీనివాస్కు పదోన్నతి




**పాలకుర్తి, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలకుర్తి మండలం బసంత్‌నగర్ ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలకు చెందిన ఎన్సీసీ ఉపాధ్యాయుడు చందా శ్రీనివాస్‌కు కరీంనగర్‌లోని ఎన్సీసీ 9(టీ) బెటాలియన్‌లో సెకండ్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఏ.కే. జయంత శ్రీనివాస్‌కు గౌరవప్రదంగా ర్యాంకును అందజేశారు. ఈ పదోన్నతి తన కృషికి లభించిన గుర్తింపని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.స్కూల్ హెడ్‌మాస్టర్ మహేంద్రన్ ఆయనను అభినందిస్తూ, ఈ పదోన్నతి పాఠశాలకు మరింత గౌరవం, బాధ్యతలు తెచ్చిందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇప్పుడు సవర్ణ “మహిళా బిల్లు”ను అడ్డగించే శక్తులేవీ ?

భారతదేశంలో మహిళా హక్కుల రక్షణను చట్టబద్ధం చేయడానికి హిందూ కోడ్ బిల్లును రూపొందించింది రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. మహిళా బిల్లు వీగిపోతే మనస్థాపశీగా తన మంత్రి పదవినీ కూడా వదిలేసిన గొప్ప మహిళోద్ధరకుడు. చరిత్రలో ఇప్పటివరకు మహిళల కోసం అంత గొప్ప త్యాగం చేసిన ప్రజా ప్రతినిధులు కనిపించరు .అప్పుడు అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లును వ్యతిరేకించిన ఆధిపత్య కుల మగ, మహిళా శక్తులే, సబ్ కోటాతో ఉండాలన్న మహిళా బిల్లును అడ్డుకొని తాత్సారం చేసినాయి.30 ఏళ్ల తాత్సారం తర్వాత, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళల అస్తిత్వ రాజకీయ రాజకీయాల తర్వాత కూడా మళ్ళా అదే సబ్ కోటా లేని ‘మహిళా(సవర్ణ) బిల్లు’ మహిళా బిల్లుగా 2023 లో పార్లమెంట్ లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం బహుజన సమాజానికి ఒక రాజకీయ చారిత్రక విషాదం.

భారత జనాభాలో మహిళలు సగం. ఆ సగం జనాభాలో శ్రామిక శక్తులైన బహుజన కులాల మహిళలు (90%) మెజారిటీ . సామాజిక శ్రమలలో లేని ఆధిపత్య కుల(ఓసీ) మహిళల (10% ) జనాభా చాలా చిన్నది.

1952 మొదటి పార్లమెంటు ఎన్నికల నుంచి ఇప్పటి 2024 ఎన్నికల దాకా గమనిస్తే మైనారిటీ ఓసి మహిళలు చట్టసభల్లో డిస్ ప్రొపోర్షనెట్ (95%) గా ప్రాతినిధ్యాలు కలిగి వుంటే, మెజారిటీ జనాభాగా వున్న బహుజన మహిళలు తమకు జరిగే అన్యాయాలపై,హక్కులకై చట్ట సభల్లో పోరాడే అవకాశం లేకుండా నష్టపోయారు.

మొదటి పార్లమెంటు(1952) సభలో ఓసి మహిళలు - 33,
ఎస్సీ మహిళలు - 4
ఈ అసమాన పరంపర 2024 దాకా కోన సాగుతూనే ఉంది.
18వ (2024 ) లోక సభలో ఓసీ మహిళలు - 55, ఎస్సీ మహిళలు -11
ఎస్టీ మహిళలు -5,
బీసీ మహిళలు-4.,.
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బహుజన కులాల మహిళల ప్రాతినిధ్యం మరీ దారుణం.
119 ఎం.ఎల్.ఎ లలో మహిళలు-9
ఓసీ మహిళలు- 5
బీసీ మహిళ -1
ఎస్సీ మహిళ-1
ఎస్టీ మహిళలు -2
ఇట్లా ఉన్నాయి
సామాజిక జెండర్ ప్రజాస్వామ్యాలు మన చట్టసభల్లో.

మహిళా ప్రాతినిధ్యాలంటే ఏ కులాల మహిళల ప్రాతినిధ్యాలు? అనే స్పష్టత పాలక కుల మగ రాజకీయ పార్టీలతో పాటు ఆయా మహిళలు కూడా సమాజాన్ని ఏమారుస్తున్నారు. మహిళలంటే ఆధిపత్య కుల మహిళలనే ప్రాతి పదికలుగా తీసు కోవడమే జరుగుతుంది.

భారత దేశంలో రాజకీయ పార్టీలన్నీ ఆధిపత్య కులాల మగ వారి కంట్రోల్లో ఉన్న పార్టీలు.వ్యవస్థల్ని నడిపిస్తున్న వీరు సామాజిక జెండర్ ప్రజాస్వామ్యాలకు వ్యతిరేకంగా, రాజ్యాంగ విరుద్ధంగా తమ కుటుంబాల్లోని మహిళలకు ఆస్తి వారసత్వం లాగా, రాజకీయ వారసత్వాన్ని లెక్కకు మిక్కిలిగా ఇచ్చి అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభలకు పంపుతున్న ప్రాక్టీస్ గత ఏడు దశాబ్దాలుగా నిరాటంకంగా నడుస్తుంది.

అట్లా అతి తక్కువగా వున్న ఓసి మహిళలదే చట్ట సభల్లో పెద్ద మెజారిటీగా ఉంటూ వస్తుంది. బహుజన కులాల మహిళల పట్ల, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యాల పట్ల ఆధిపత్య కుల మగ రాజకీయ నిర్లక్ష్య వైఖరి, నిరాకరణ కొనసాగుతుంది.

నిజానికి చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యానికి సంబంధించిన ,మహిళా రిజర్వేషన్ బిల్లు మహిలా శ్రేణుల జనాభా దామాషా ప్రకారంగా రూపొందించ బడలేదు. బిల్లు రూపాకర్తలుగా గీతా ముఖర్జీ, ప్రమీల దండావతే వంటి సవర్ణ మహిళా ప్రజాప్రతి నిధులు బిల్లు రూపకల్పనలో బహుజన మహిళని భాగం చేయని ఆధిపత్యం.



మహిళలశీతా ఒక్కటె అనే అప్రజాస్వామికా ల వల్ల, ‘మహిళలంటే ఓసి మహిళలనే ప్రాతిపదిక గా తీసుకొని, ఓ బి సి, మైనారిటీ మహిళలని విస్మరించి రూపొందించిన బిల్లు. మహిళా రిజర్వేషన్ బిల్లు.
రూపకర్తల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు ఉండి వుంటే సబ్ కోటాతో మహిళా బిల్లు రూపొందేది.
కుటుంబ వారసత్వంగా , రాజ్యాంగ విరుద్ధంగా, అక్రమంగా చట్టసభలకు వెళ్ళడం క్షేమకరమ్ కాదని ఆదిపత్య కుల రాజకీయ పార్టీలు తమ మహిళలు చట్టపరమైన హక్కులతో చట్టసభలకు వెళ్లేందుకు ఉద్దేశపూర్వకంగా రూపొందించిన బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లు . రాజకీయ పార్టీల మగస్వామ్య కనుసన్నల్లో .,.

ఓసి మహిళల కోసం ఓసి మహిళల చేత రూపొందించబడిన బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లు. బిల్లును పార్లమెంట్లో పెట్టినప్పుడు ‘చట్టసభల్లో రిజర్వేషన్లు బహుజన మహిళలకు కూడా వాటా ఉండాలని,సబ్ కోటా చేర్చాలని, సబ్ కోటా లేని బిల్లును ఆమోదించేది లేదని బహుజన రాజకీయ పార్టీలైన ఎస్పీ,బీఎస్పీ పార్టీ నాయకులు బిల్లును వ్యతిరేకించడంతో సవర్ణ ‘మహిళా రిజర్వేషన్ బిల్లు’ ఆగింది. సబ్ కోట చేర్చడం సామాజిక జెండర్ న్యాయం. ఈ బిల్లును వ్యతిరేకించిన వారిని అభివృద్ధి నిరోధకులనీ , మహిళా విరోధులనీ,సబ్ కోట కోరుతున్న వారి వల్లనే మహిళా బిల్లు ముందు పడడం లేదని, వీగి పోయిందని ప్రచారం చేశారు. మార్క్సిస్ట్, ఫెమినిస్ట్ మహిళా సంఘాలు కూడా మహిళలని కులాల వారిగా విభజించొద్దని ,ఐక్యత చెడుతోందని, సబ్ కోటా లేని సవర్ణ మహిళా యధాతధ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని వాదించారు.

నిజానికి మహిళలు ప్రత్యేక సామాజిక వర్గంగా లేరు. సమాజంలో పురుషులు వివిధ కులాలు, మతాలుగా ఉన్నట్లే మహిళలు కూడా భిన్న సామాజికంగా ఉన్నారనేది వాస్తవం.ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చుతూ ఆధిపత్య కుల మగ, మహిళా రాజకీయాలు మాయ చేస్తూన్నాయ్.

1952 నుంచి ఏడు దశాబ్దాలుగా నిరవధికంగా చట్టసభల్లో అధిక సంఖ్యకులుగా ప్రాతినిధ్యం చేస్తున్న సవర్ణ మహిళల వల్ల బహుజన కులాల మహిళలకు జరిగిన ప్రయోజనం శూన్యం. ఆధిపత్య కులాల మహిళలపై అన్యాయం జరిగినప్పుడు అత్యాచారాలు, హత్య లు జరిగినప్పుడు మాత్రమే ,ఈ మహిళల గొంతు ఎంత తీవ్రంగా స్పందిస్తుందో, జాతీయంగా అంతర్జాతీయంగా ఎంత గగ్గోలుపెడుతుందో, ఎంత సంచలనం చేస్తుందో నిర్భయ దిశ ఘటనల్లో చూసినము.కానీ నిత్యం ఎస్సీ, ఎస్టీ మహిళల మీద జరిగే అత్యాచారాలు హత్యల మీద వారి గొంతులు మౌనముద్రలై తయి. చట్టసభలలో వున్న ఓసీ మహిళలు, అట్టడుగు బహుజన మహిళల సమస్యల మీద మాట్లాడం ప్రశ్నలు రేకెత్తించడం, చర్చలు చేయడం,డిబేటు జరపడం ఉండదు.

అందుకే ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు తమకోసం తామే నిలబడాలని, కలె బడాలని, తమ రాజకీయ, ఆర్థిక సామాజిక హక్కుల కోసం చట్టసభల్లో జనాభా దామాష ప్రకారం ప్రాతినిధ్యం ఉండే బహుజన ‘మహిళా రిజర్వేషన్ బిల్లు’ కై మూడు దశాబ్దాలుగా జరిగిన పోరాటమ్.

1996 నుంచి బిల్లులో సబ్ కోట చేర్చకుండా నానబెట్టి, నానబెట్టి తేల్చకుండా కోల్డ్ స్టోరేజ్ లో పడేసినా, చట్టసభల్లో ఓసీ మహిళల ప్రాతినిధ్యం ఏ అడ్డంకులు లేకుండా సజావు గానే సాగింది.

అకస్మాత్తుగా ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం 2024 పార్లమెంట్ ఎలక్షన్స్ కు ముందు, 2023 సెప్టెంబర్ లో 106 రాజ్యాంగ సవరణ చట్టం చేసి,ఓబీసీ, మైనారిటీ మహిళల కోటాల ప్రజాస్వామ్యాలు లేకుండానే ‘నారీ శక్తి వందన్ అధినియం’ పేరుతో సవర్ణ ‘మహిళా రిజర్వేషన్ బిల్లు ‘ ను పార్లమెంట్లో ఏకగ్రీవంగా ఆమోదింపచేసింది. బలమైన బహుజన రాజకీయ పార్టీల గొంతులు లేనందువల్ల సబ్ కోటా లేని సవరణ మహిళా బిల్లు ఏకగ్రీవంగా ఆమోదము పొందింది.ఎస్సీ ఎస్టీ మహిళల్ని బిల్లులో చేర్చింది వారి మీద ప్రేమతో కాదు, వుద్ధరణకు కాదు. (బీజేపీ 31 మంది మహిళా ఎంపీలను గెలిపిస్తే .,. వారిలో ఒకే ఒక ఎస్సీ మహిళా ఎంపీ)

ఎస్సీ ఎస్టీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు రాజ్యాంగదేశంగా ఉన్నవే. ఓబీసీ, ముస్లిం మహిళలు కూడా ఈ దేశ మహిళలే కదా! వారిని ఎందుకు బిల్లులో విస్మరించినట్టు? బలీయమైన కుల మగ మనువాద రాజకీయ శక్తులు సబ్ కోటాను అణచివేసి తమ ‘మహిళల ప్రాతిపదికగా రూపొందించిన బిల్లును యధావిధిగా పాస్ చేయించినది. బిల్లు అమలు కావాలంటే సెన్సస్, డీలిమిటేషన్ జరిగిన తర్వాతనే అనీ వాటితో లింకు పెట్టింది.

కానీ ఎన్ డి ఏ ప్రభుత్వం హడావుడిగా ఈ నెల (16,17,18) ప్రత్యేక పార్లమెంట్ సభలు పెట్టీ మహిళా బిల్లును 2029 లోనే అమలు చేయాలని ప్రచారం చేసుకుంది. మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లును ఆమోదించుకునే కుతంత్రం వీగిపోయింది.ఈ సందర్భంగా రాజకీయ పార్టీలన్నీ మహిళా బిల్లుని వెంటనే అమలు చేయాలని డైలీమిటేషన్ తో కలప వద్దని మాట్లాడినయి. కాని మహిళా బిల్లు సబ్ కోటా మీద వత్తిడి తేలేక పోయినాయి. ఒత్తిడి తేలేక పోవడానికి కారణం వారి మహిళల ప్రాతినిధ్యాలకు జరిగిన నష్టమేమీ లేదు కనుక. నష్టపోతున్న మహిళలంతా బలమైన బహుజన మహిళా పోరాటాలు నిర్మించాలి.

ఓబీసీ మహిళా శ్రేణుల జనాభా దామాషా ప్రకారం మహిళా రిజర్వేషన్స్ లేనంత వరకు ఈ మహిళా బిల్లు సవర్ణ మహిళా రిజర్వేషన్ బిల్లే.

**కావలి. అమృత**
**సామాజిక కార్యకర్త..**



# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట





- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన
- 180 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



**మంచాల ఏప్రిల్ 25 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలంలోని ఆగపల్లి, కాఫుజ్ ఘాట్ ,మంచాల ,నోముల గ్రామాల్లో పర్యటించిన ఆయన ఒక కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసి మండల కేంద్రంలో 180 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం మంచాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తద్వారా గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి భూపతిగల్ల మహిపాల్ వెదిరే హనుమంత్ రెడ్డి గుండమోని జయమ్మ మల్లేష్ వింజమూరు రాంరెడ్డి బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య ప్రేమాకర్ రెడ్డి శిల్పారెడ్డి మంతని శివ ఎర్పుల మానస వినయ్ జెనిగా వెంకటేష్ ఎడమ నరేందర్ రెడ్డి ముచర్ల వెంకటేష్ గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ పెర్కా మూర్తి బూరుగు ఐలేష్ భారత్ రెడ్డి పల్లాటి జయానందం పాండాల యాదయ్య గౌడ్ కసరమోని రాజేష్ ఎర్పుల సంజీవ ఎర్పుల రాజు బద్దుల బాలయ్య చేతాళ్ళ సతీష్ కొంకని విజయ్ పాండాలా శ్రీనివాస్ రాజు నాయక్ బాలకోటి నాయక్ రాజ్ కుమార్ కిషన్ నాయక్ రావుల నాగరాజు గొరిగే కృష్ణ సపవత్ గణేష్, రావుల శ్రీనివాస్ , మంచాల ఎమ్మార్వో ప్రసాద్ రావు, ఎంపిడివో బాలశంకర్, ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మధు మరియు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేరేడ్‌మెట్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం






**నేరేడ్‌మెట్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మూడుగుల్ల దేవాలయం ప్రాంగణంలో శనివారం సాయంత్రం జరిగిన హిందూ సమ్మేళనం ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. భక్తి, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం విశేష స్పందనను పొందింది.సీతారాముల, బతుకమ్మ, బోనాల ఊరేగింపులతో పాటు వందేమాతరం గీతాలాపనతో సభ ప్రారంభమైంది. వివిధ కాలనీల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం, గోవింద నామ సంకీర్తన, లింగాష్టకం, అరుణాచల శివ స్తోత్రం, భగవద్గీత పారాయణం నిర్వహించారు. వారి గళాలాపనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో మార్మోగాయి.సాంస్కృతిక కార్యక్రమాలు సభకు మరింత మెరుగు తెచ్చాయి. శ్రీదేవి నాట్యాలయ, కళాకృతిజ్ నృత్య--సంగీత అకాడమీ, శ్రీ సత్య మ్యూజిక్ అకాడమీ, కల్పతరు కూచిపూడి డాన్స్ అకాడమీ కళాకారులు శాస్త్రీయ--సాంప్రదాయ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. గురువు ఇంద్రాణి శిష్యుల నృత్యావిష్కరణలు, శివాజీ ఏకపాత్రాభినయం, భక్తిగీతాలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రధాన వక్తగా విరాట్ ఇంటిగ్రల్ ఆర్ �d డీ ఫౌండేషన్ సీఈఓ మంచూరి అమర్నాథ్ రెడ్డి, మహిళా వక్తగా సింగపురం శిరీష వెంకటరమణ పాల్గొని హిందూ సమాజంలో ఐక్యత, మహిళల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథులుగా శ్రీరామ సేవా తత్పరులు ప్రము వేణుగోపాచార్యులు, శ్రీ సౌమిత్రి వేణుగోపాలాచార్యులు హాజరై ధార్మిక విలువలు, సనాతన సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించారు.వక్తలు మాట్లాడుతూ, “హిందువులందరూ కులమత భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలి. సనాతన ధర్మంలో మహిళలను శక్తి స్వరూపిణిగా భావిస్తారు. భూమిని గోమాతగా, నదులను గంగా మాతగా, గోవును గోమాతగా పూజించే సంప్రదాయం మన సంస్కృతిలో ఉన్న గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది” అని పేర్కొన్నారు.పరిసర ప్రాంతాల హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఏబీవీపీ నిరసన

**హుస్నాబాద్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద పాంప్లెట్ విడుదల చేసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ చింతల పవన్ కుమార్ మాట్లాడుతూ, పేద మరియు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో అమలులోకి వచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా నిలిపివేయాలని చూస్తోందని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు హైకోర్టును ఆశ్రయించినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో విద్యార్థులపై ఫీజులు వసూలు చేసుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వులు రావడం దురదృష్టకరమని అన్నారు. ప్రతి సంవత్సరం



సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని, రూ.10,000 కోట్ల బకాయిలు విడుదల చేయకుండా పథకాన్ని నిలిపివేయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, హుస్నాబాద్ నగర సంయుక్త కార్యదర్శి అంజి, విరాట్, శశికుమార్, మణికంఠ, పూర్ణచందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



**పాలకుర్తి, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు మరియు బహుమతులు అందజేశారు. పిల్లల్లో చదువుపై శ్రద్ధ పెంచి, క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నత విద్యను అభ్యసించి తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని సిడిపిఓ అలేఖ్య సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సీపెల్లి అంజలి, పొన్నం నిర్మల, బద్రి భాగ్య, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ వేడుక పిల్లల్లో విద్యాపై ఆసక్తి పెంచి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకునేలా ప్రోత్సహిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రధాన రహదారిపై డివైడర్ల ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేసిన స్థానికులు



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
19వ డివిజన్ పరిధిలోని జగిత్యాల మెయిన్ రోడ్‌పై తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కాళోజి నగర్ వాసులు డివైడర్ల ఏర్పాటు కోసం చేసిన విజ్ఞప్తి ఫలించింది.కాలనీ వాసులు రోడ్ దాటుతుండగా పలుమార్లు ప్రమాదాలు జరిగిన విషయం 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి--కృష్ణ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, వారు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు వివరించారు. అనంతరం ఆర్‌అండ్‌బి ఈఈ మల్లారెడ్డి రోడ్డును పరిశీలించి డివైడర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.డివైడర్లు ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగం తగ్గి, ప్రమాదాలు నివారించబడతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై కాళోజి నగర్ కాలనీ గ్రీన్ హోమ్స్, వాల్యూ హోమ్స్ అధ్యక్షులు దావ శ్రీనివాస్ రెడ్డి, రమణ రెడ్డి, సమ్మిరెడ్డి మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చర్యతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు కొనసాగించాలని కోరారు.

# ఎస్ఐఓ జిల్లా కాన్ఫరెన్స్ విజయవంతం చేయాలని పిలుపు




**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెద్దపల్లి జిల్లా కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముజైపుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎంబీ గార్డెన్స్‌లో జరిగే సమావేశానికి యువత పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. యువతలో అక్షరాస్యత లోపం, లక్ష్యరాహిత్యం, నిరుద్యోగ భయం, సోషల్ మీడియా దుర్వినియోగం, నైతిక విలువల నుండి దూరమవుతున్న పరిస్థితులను ప్రస్తావించారు.ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం లేకపోవడంతో సామర్థ్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, ఈ నేపథ్యంలో జాతీయ, రాష్ట్రస్థాయి ప్రముఖ నాయకుల ప్రసంగాల ద్వారా యువతకు స్పష్టమైన జీవిత లక్ష్యం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన జీవన విధానం ఏర్పడేలా అవగాహన కల్పించబడుతుందని తెలిపారు.ఈ సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఆతిఫ్, సయ్యద్ నస్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత..


**సీఎం నివాసం వద్దకు ర్యాలీకి నిరసకారులు యత్నం**



**ఇంఫాల్: ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎం నివాసం వద్దకు ర్యాలీ గా వెళ్లేందుకు నిరసకారులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులతో ఘర్షణ జరుగడంతో బాష్పవాయు ప్రయోగించారు. ఏప్రిల్ 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇంటిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ దాడిలో ఇద్దరు చిన్న పిల్లలు మరణించగా, వారి తల్లి తీవ్రంగా గాయపడింది. దీంతో మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. కాగా, శనివారం ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడానికి సీఎం యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో నిరసనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు బాష్పవాయువును ప్రయోగించారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు.

# కిక్కిరిసిన కేదార్‌నాథ్..

**-3 రోజుల్లో 90 వేల మంది భక్తులు**



**రుద్రప్రయాగ్: ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఛార్‌థామ్ యాత్రలో భాగమైన కేదార్‌నాథ్‌కు భక్తులు పోటెత్తారు. జ్యోతిర్లింగాన్ని దర్శించుకునేందుకు జనం ఎగబడుతున్నారు. ఆలయాన్ని ఓపెన్ చేసిన తొలి మూడు రోజుల్లోనే సుమారు 90 వేల మంది భక్తులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. దీంతో కేదారీశ్వరుడి దర్శనం ఆలస్యం అవుతున్నది. బుధవారమే కేదార్‌నాథ్ ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. రుద్రప్రయాగ్ ఎస్పీ నిహారిక తోమర్ మాట్లాడుతూ.. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నట్లు వెల్లడించారు ఏప్రిల్ 22వ తేదీన మొదటి రోజు సుమారు 38 వేల మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నట్లు చెప్పారు. రెండో రోజు 25 వేల మంది, మూడో రోజు 30 వేల మంది యాత్రికులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. కేదార్‌నాథ్ థామ్‌లో భద్రత కట్టుదిట్టంగా ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. రాష్ట్ర పోలీసులతో కేంద్ర పారామిలిటరీ బలగాలను కూడా మోహరించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఎమర్జెన్సీ దళాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జిల్లా మెజిస్ట్రేట్ విశాల్ మిశ్రా ఆలయ పరిసరాల్లో పర్యవేక్షణ చేశారు. ట్రావెల్ అప్‌డేట్స్ గురించి పోలీసు, అడ్మినిస్ట్రేషన్ విభాగం అందించే సమాచారాన్ని మాత్రమే భక్తులు ఫాలోకావాలన్నారు.

# అస్సాంలో సెంచరీ... బెంగాల్‌లో డబుల్ సెంచరీ



**గౌహతి ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అస్సాం, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. తొలి దఫా ఎన్నికల తర్వాత బీజేపీ గ్రాఫ్ మరింత దూకుడుగా మారిందన్నారు. అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లో తమ పార్టీ అద్భుత విజయాలు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో తమ పార్టీపై సెంటిమెంట్ పెరిగిందన్నారు. ఓ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి దశ ఎన్నికలు పూర్తి అయ్యాయని, పూర్తి విశ్వాసంతో చెబుతున్నానని, తొలి దశ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ 119 సీట్లు గెలుస్తుందని, ఇక అస్సాంలో 100 సీట్లు, బెంగాల్‌లో 200 సీట్లు గెలుస్తామని బిశ్వశర్మ అన్నారు. తమిళనాడు, బెంగాల్‌లో ఏప్రిల్ 23వ తేదీన పోలింగ్ సజావుగా సాగింది. అక్కడ రీపోలింగ్‌కు ఎటువంటి ప్రతిపాదన రాలేదు. 234 స్థానాలు ఉన్న తమిళనాడులో ఒకే రోజు పోలింగ్ నిర్వహించారు. కానీ బెంగాల్‌లో రెండు దఫాలుగా నిర్వహిస్తున్నారు. ఫస్ట్ ఫేజ్‌లో 151 స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఇక 29వ తేదీన జరిగే రెండో దశ ఎన్నికల్లో 142 స్థానాలకు పోలింగ్ జరగనున్నది.

# నార్వేలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం!




**ఓస్లో ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
16 ఏండ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వాడకుండా చేయడంలో ఆస్ట్రేలియా విధానాన్ని అనుసరిస్తున్న దేశాల జాబితాలో నార్వే చేరనుంది. ఈ ఏడాది చివరి నాటికి దీనిపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని ఆ దేశం శుక్రవారం పేర్కొన్నది. 'పిల్లలు పిల్లల్లాగే వారి బాల్యాన్ని గడపాలని మేం కోరుకుంటున్నాం. అందుకోసమే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నాం' అని నార్వే ప్రధాని జొనాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఆటలు, స్నేహాన్ని, రోజువారీ జీవితాన్ని అల్గారిథమ్‌లు, స్క్రీన్లు లాగేసుకోకూడదు. పిల్లల డిజిటల్ జీవితాలను రక్షించేందుకు ఇదొక ముఖ్యమైన చర్య' అని ఆయన చెప్పారు. అయితే ఏయే సోషల్ మీడియా వేదికలపై నిషేధం విధించేది ప్రభుత్వం ప్రకటించలేదు.

# సెన్సస్--2027కు శ్రీకారం

# జిల్లాలో స్వీయ గణన ప్రారంభం



**సిద్దిపేట, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్--2027లో భాగంగా జిల్లాలో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కార్యక్రమం ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్జీలు, ఎమ్మెల్సీలు తమ స్వగృహాల్లోనే నిర్దేశిత వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన మరియు జియో ట్యాగింగ్ ప్రక్రియను ఎమ్యునరేటర్లు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే రెండు దశల్లో ఎమ్యునరేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో గ్రామాల వారీగా సర్పంచులు, గ్రామ ప్రముఖులు, మహిళా సంఘాల అధ్యక్షుల ద్వారా స్వీయ గణన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లతో ఈ ప్రక్రియను చేపట్టాలని కమిషనర్లకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ స్వగృహాల వద్దనే స్వీయ గణన చేసుకోవాలని, ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, దీనివల్ల గణన మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, వేగంగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సెన్సస్--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రోజువారీ లక్ష్యాల ప్రకారం ఈ నెల 30లోపు పూర్తి చేయాలని తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీ సీఈఓ రమేష్, డీపీఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**- పెళ్లికి వెళ్లి తిరిగి వస్తూ ఐదుగురు మృతి**




**లక్నో ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉత్తరప్రదేశ్ లో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన బర్సత్ పూర్ అహిరాని జాతీయ రహదారిపై శనివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో జరిగింది. ఒక స్కార్పియో వాహనం అదుపుతప్పి పక్క రోడ్డుపైకి దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న ట్రైలర్ ట్రక్కును బలంగా ఢీకొట్టిందని ఘోసి సర్కిల్ ఆఫీసర్ జితేంద్ర సింగ్ తెలిపారు. రాంచీలో కుమార్తె వివాహ వేడుకకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్కార్పియో వాహనంలో ఉన్న ఐదుగురు అక్కడిక్కడే మృతి చెందారని ఆయన అన్నారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని పోలీసులకి సమాచారమందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మౌలోని జల్లా ఆసుప్రతికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. కాగా, మృతులను వినయ్ శ్రీవాత్సవ (53), ఆయన కుమారుడు క్రితార్థ్ శ్రీవాత్సవ (27), ఆయన భార్య అర్చన, రవీంద్ర యాదవ్ (20), పురుషోత్తం కుమార్ (28)లుగా పోలీసులు ధృవీకరించారు.

# ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి..

**-పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ తో భేటీ**




**టెహ్రాన్ : ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో ఇస్లామాబాద్ లో శనివారం భేటీ అయ్యారు. ఇరు నేతలు భేటీ అయిన వీడియోను ఇరాన్ రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఈ సమావేశంలో ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరీబాబాది, విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి, రాయబారి రెజా అమీరీ మొఘాదంలు పాల్గొన్నారు. ఇక పాకిస్తాన్ వైపు అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ, పలువురు అధికారులు ఉన్నారు. కాగా, ఈ వీడియోకు సంబంధించి అరాఘ్చి, మునీర్‌ను కలిశారని మాత్రమే ఇరాన్ రాయబార కార్యాలయం క్యాప్షన్ జోడించింది. చర్చలకు సంబంధించిన వివరాలను రాయబార కార్యాలయం వెల్లడించలేదు. అమెరికా -- ఇరాన్ ల మధ్య శాంతి ఒప్పందం కుదుర్చేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఏప్రిల్ 12న చర్చలు జరిగాయి. కానీ.. అవి సఫలం కాలేదు. మరోసారి తాజాగా ఏప్రిల్ 25న చర్చలు జరగనున్నాయి.

## పుణ్యక్షేత్రాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్కు వినతి



**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: జిల్లాలోని పర్యాటక, పుణ్యక్షేత్రాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీసీ సంఘం నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం జాతీయ కోఆర్డినేటర్, సామాజిక ఉద్యమకారుడు ఆకుల స్వామీ వివేక్ పటేల్ మాట్లాడుతూ, పెద్దపల్లికి ప్రత్యేక పర్యాటక ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామగిరి ఖిల్లా, ధూళికట్ట బౌద్ధ స్తూపం, సబ్బితం జలపాతం, ఓదెల మల్లన్న దేవాలయం, రాముని గుండాల వంటి పుణ్యక్షేత్రాలు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వివేక్ పటేల్ తెలిపారు, తమ వినతికి స్పందించిన మంత్రి పర్యాటకాభివృద్ధి కోసం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని. ఈ వినతితో జిల్లాలోని పుణ్యక్షేత్రాలు, పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చే

# కార్మికశాఖలో నూతన ఇంచార్జీ అధికారిగా మహమ్మద్ రఫీ



**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి ఇంచార్జీ కార్మికశాఖ అధికారిగా మహమ్మద్ రఫీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన కరీంనగర్‌లో అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు పెద్దపల్లి కార్మికశాఖ అధికారిగా పనిచేసిన హేమలత విధుల్లో నిర్లక్ష్యం వహించారనే కారణంతో కార్మికశాఖ స్పెషల్ కమిషనర్ పమేళ సత్పతి ఆమెను సస్పెండ్ చేశారు. బాధ్యతలు చేపట్టిన రఫీ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు కార్మిక సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.